ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 01-09-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై దర్యాప్తు ను CBI కి అప్పగించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును CBI కి అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్య ఈరోజు శాసన మండలి 5 బిల్లులను ఆమోదించింది. తర్వాత మండలి నిరవధికంగా వాయిదా పడింది.

3. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

4. రేపటి నుంచి కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని , అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ ఆదేశించారు.

**<u>శాసనసభ</u>**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై దర్యాప్తు జరిపేందుకు ఈ అంశాన్ని సిబిఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జస్టిస్ PC ఘోస్ విచారణ సంఘం నివేదికపై అర్ధరాత్రి దాటెంత వరకు , 10 గంటల పాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ ఈ విషయాన్ని చెప్పారు.

**సౌండ్ బైట్ ... సీఎం**

కాళేశ్వరం ప్రాజెక్ట్ దెబ్బతినడంతో పెద్దఎత్తున ప్రజాధనం వృధా అందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ రైతులకు ఎలాంటి ఉఫయోగం లేదని ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ పేరుతో ప్రజాధనాన్ని వృధా చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రసంగం సమయంలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ మాట్లాడుతూ... కమిషన్ నివేదికలో NDSA, విజిలెన్స్, కాగ్, నిపుణుల కమిటీ నివేదికలను పొందుపరచలేదని అన్నారు.

MSL

**<u>శాసనమండలి:</u>**

రాష్ట్ర శాసనసభ నిన్న నిరవధికంగా వాయిదా పడగా , శాసన మండలి ఈరోజు నిరవధికంగా వాయిదా పడింది. ఈ ఉదయం సమావేశమైన శాసన మండలి , రాష్ట్రంలో మునిసిపాలిటీలు , పంచాయితీలలో BCలకు 42 శాతం రిజర్వేషన్లు

కల్పించే విషయమై ప్రస్తుతం ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తి వేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులను మూజువాణీ ఓటుతో ఆమోదించింది. శాసనసభ ఈ బిల్లులను నిన్న ఆమోదించిన విషయం తెల్సిందే. కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును CBIకి అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై BRS సభ్యుల ఆందోళన మధ్య ఎలాంటి చర్చ లేకుండానే శాసన మండలి ఐదు బిల్లులను ఆమోదించింది. 2025 తెలంగాణ మున్సిపాలిటీల (రెండో సవరణ) బిల్లు, తెలంగాణ మున్సిపాలిటీల (మూడో సవరణ) బిల్లు, 2025 తెలంగాణ పంచాయతీ రాజ్ (రెండో సవరణ) బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడో సవరణ) బిల్లు , 2025 తెలంగాణ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ రిజిస్ట్రేషన్ , రెగ్యులేషన్ బిల్లులు మండలి ఆమోదం పొందాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై CBI దర్యాప్తు విషయమై ప్రతిపక్ష BRS సభ్యులు శాసన మండలిలో నిరసన వ్యక్తం చేశారు.

------------MSL/GSG

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. ప్రస్తుతం 46.2 అడుగులు వద్ద గోదావరి ప్రవహిస్తోంది. సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**సింగరేణి...విత్ సౌండ్ బైట్**

సింగరేణి కార్యకలాపాలను , భవిష్యత్తులో వివిధ దేశాలకు విస్తరించడంపై దృష్టి సారిస్తామని సింగరేణి సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం స్పష్టం చేశారు నిన్న రాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 55వ రక్షణ పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బలరామ్ మాట్లాడుతూ...

(sound byte … balaram)

-PTC-MNCL

**కిసాస్ సమ్మాస్ నిధి … సౌండ్ బైట్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని , రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు పెరుక గంగరాజు అన్నారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ ఆయన...

**సౌండ్ బైట్ … గంగరాజు**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**తానిపర్తి చికిత:**

పెద్దపల్లి జిల్లా , ఎలిగేడు మండలం , సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన మేటి క్రీడాకారిణి చికిత... కెనడాలో జరిగిన వరల్డ్ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్ అండర్ 21 మహిళా విభాగంలో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి చికిత ఆకాశవాణితో మాట్లాడుతూ...

**BYTE: చికిత**

PTC, పెద్దపల్లి

**కామారెడ్డి వర్షాలు...**

రేపటి నుంచి కామారెడ్డి జిల్లాలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని , అందువల్ల జిల్లాలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండి , ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

-పిటిసి, కామారెడ్డి

**<u>ఖమ్మం - వర్షాలు</u>**

ఖమ్మం జిల్లాలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మం నుంచి బోనకల్లు మీదుగా విజయవాడ వెళ్లే బస్సు సర్వీస్ లను ఉదయం నుంచి నిలిపివేశారు. రామకృష్ణాపురం వద్ద మున్నేరు నది రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కామేపల్లి మండలం పొన్నెకల్ వద్ద బుగ్గవాగు వంతెన పై నుంచి రెండు అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో పొన్నెకల్ - కొత్తలింగాల మధ్య రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.

పిటిసి, ఖమ్మం

**భారీ వర్షాలు....**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. మహబూబాబాద్ గూడూరు మండలం భూపతిపేట గ్రామంలో అత్యధికంగా 12 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయింది..గూడూరు శివారు లో పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గూడూరు నుంచి కేసముద్రం , నెక్కొండ మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

-పిటిసి, మహబూబాబాద్

**ఎల్లంపల్లి ప్రాజెక్టు, మంచిర్యాల....**

మంచిర్యాల జిల్లా లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు , ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు , శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు 22 గేట్లు ఎత్తి 4 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

పిటిసి, మంచిర్యాల

**భారీ వర్షాలు-ఆసిఫాబాద్:**

నాలుగు రోజుల క్రితం వరకు భారీ వర్షాలతో ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడగా, మరోసారి అల్పపీడన ప్రభావంతో జిల్లాలో నిన్న రాత్రి నుండి వర్షం ప్రారంభమైంది. జిల్లాలోని అన్ని మండలాల్లో రాత్రి నుండి ఓ మోస్తరు వర్షం

కురుస్తోంది. ఏజెన్సీ మండలాలైన కెరమెరి , జైనుర్, సిర్పూర్, లింగాపూర్ లలో వర్షం ఎక్కువగా ఉంది. జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులైన కొమురం భీం , వట్టి వాగు పరివాహక ప్రాంతాల్లో వర్షం ఎక్కువగా పడడంతో ఇన్ ఫ్లో ను ఆధారంగా చేసుకుని అధికారులు గేట్లు పైకెత్తి నీటిని వదులుతున్నారు.

–పిటిసి, ఆసిఫాబాద్

**మిడ్ మానేరు....**

రాజన్నసిరిసిల్ల జిల్లా , బోయినపల్లి మండలం మన్వాడ వద్ద గల మిడ్ మానేరు ప్రాజెక్టుకు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ ఉదయం వరకు మిడ్ మానేరు ప్రాజెక్టుకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు నుంచి 7 వేల క్యూసెక్కులు , ఎస్సా రెస్పీ నుంచి 13 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇక్కడి నుంచి అన్నపూర్ణ జలాశయానికి నీటిని తరలిస్తున్నారు.

–పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**ఆలయం మూసివేత**

చంద్ర గ్రహణం సందర్భంగా ఈనెల 7న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాలను మూసివేస్తు న్నట్లు ఈవో రమాదేవి , ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 8న సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కలెక్టర్ తనిఖీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈరోజు సిరిసిల్ల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.

పిటిసి, సిరిసిల్ల

**<u>పరిసరాల పరిశుభ్రత:</u>**

పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే రోగాల నివారణ సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి సీతారాం తెలిపారు. జిల్లాలోని తిర్యాని మండలంలో గల పంగిడి మాధర, గిన్నెదరి, తలండి, చెలిమెల, మంగి గ్రామాల పర్యటనలో భాగంగా తిర్యాని ఆస్పత్రి ని తనిఖీ చేశారు.

–పిటిసి, ఆసిఫాబాద్